క్లుప్తంగా

నివాళి



పేటన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సి.బెళగల్: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన వడ్డె పేటన్న(73) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సర్పంచ్ పాండురంగన్న, పార్టీ నాయకులు సంధ్యావిక్రమ్, ఎస్ఎం బాషా, సీబీ తులసి రెడ్డి, బాయికాటి మద్దిలేటి, ముందరింటి వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, ముల్ల హారున్, లచ్చప్ప ఉన్నారు.

జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం



గూడూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడూరు: జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎస్ అస్లామ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 8, 12, 6వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. పేదలకు మంచి జరిగిందని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్–2 బోయ లక్ష్మన్న, కౌన్సిలర్లు పి.రామాంజనేయులు, విజయ్, షేక్షావలి, మద్ది, కలామ్, టీచర్ కిషోర్, ఎరుకలి బజారి, దస్తగిరి, కుమార్, నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు, పత్తి రంగడు, గుంటి రంగడు, ఎస్ఈ భాస్కర్, క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలవండి



ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

గడివేముల: సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలవాలని పెసరవాయి వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మంగళవారం పెసరవాయి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికీ మరింత మేలు చేకూరుతుందన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ మాటలు నమ్మి కష్టాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. పార్టీ నాయకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనకు పట్టం కట్టండి

కల్లూరు: సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్ రెడ్డి, భీమేష్ రెడ్డి కోరారు. మంగళవారం కల్లూరు అర్బన్ 28 29 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో చేసిన మంచిని వివరించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటే వార్డులు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఆకతాయిలపై ఫిర్యాదు



ఆకతాయిలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఈఓ

కోడుమూరు రూరల్: కోడుమూరు పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే బోర్లు, పైపులైన్ల వద్ద ఉన్న ఎండుగడ్డికి కొందరు ఆకతాయిలు తరచూ నిప్పుపెడుతుండడంపై మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ అజయ్‌భాస్కర్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాగునీటి సరఫరా కోసం ఉన్న పైపులైన్లు, బోర్లు, విద్యుత్‌తీగలు కాలిపోయి పంచాయతీకి వేలాది రూపాయల నష్టం వాటిల్లుతుందని, పోలీసులు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.



గడ్డికి నిప్పు పెట్టడంతో కమ్ముకున్న పొగ

చెంచులకు న్యాయం చేస్తాం

- గత ప్రభుత్వ హయాంలో ఇళ్లు కట్టిస్తామని మోసం చేసిన టీడీపీ నాయకులు
- ఒక్కో కుటుంబం నుంచి రూ.10 వేలు వసూలు
- ఆ తప్పులన్నీ సరిదిద్దుతాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- మంచి చేసిన నాయకుడికి అండగా నిలవాలని పిలుపు



కల్లూరు: ప్రజలకు అభివాదం చేస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కొణిదేడులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: ఇళ్లు కట్టిస్తామని నమ్మబలికి ఒక్కో చెంచు కుటుంబం నుంచి రూ. 10 వేలు వసూలు చేసి మోసం చేసిన టీడీపీ నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సుగాలిమెట్ట, కేఆర్ఆర్ తండా, కొణిదేడు, పాణ్యం చెంచుకాలనీ గ్రామాల్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక టీడీపీ నాయకుడు చెంచులకు ఇళ్లు కట్టించి ఇస్తామని, కాలనీలో 30 కుటుంబాల నుంచి రూ.10 వేల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. ఆ తర్వాత పత్తాలేకుండా పోయాడన్నారు. అలాగే స్వయం సంఘాల పేరుతో రుణాలు తీసుకుని ఎగ్గొట్టారన్నారు. వారి భారం కూడా చెంచులపై పడిందన్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత విచారణ చేయిస్తామని చెప్పారు. చెంచులను ఆదుకుంటామని తెలిపారు. వైఎస్సార్‌సీపీలో జరిగిన మంచిని వివరించారు. కొత్తగా ఏర్పడిన సుగాలిమెట్ట పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, భూముల కోల్పోయిన రైతులకు గోరుకల్లు జలాశయంలో చేపలు పట్టుకునేందుకు అవకాశం కల్పించామని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు.

జగన్‌తోనే జనరంజక పాలన

ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేశారని ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డి అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సచివాలయాలు ఏర్పాటు చేసి స్థానికంగా ప్రభుత్వ పథకాలు, సేవలు అందించారని చెప్పారు. గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. పేదలు ఆర్థికాభివృద్ధి సాధించారని చెప్పారు. పేదల పిల్లలకు ఇంగ్లీస్ మీడియం బోధన తీసుకొచ్చారని తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. నాడ–నేడుతో పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలను మార్చి వేశారని తెలిపారు. కరోనా సమయంలో ఆరోగ్య సంరక్షణకు ఎంతో కృషి చేశారన్నారు. ఆర్బీకేలతో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. పేదలకు మరింత మేలు జరగాలన్నా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీబాయి, రవి రెడ్డి, సర్పంచ్‌లు దేవిబాయి, సువార్తమ్మ, మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు జాకీర్ ఉసేన్, నాయకులు పీపీ బద్రీనాథ్‌రావు, చంద్రానాయక్, లక్ష్మీనాయక్, ఆశోక్‌రెడ్డి, ఆశీర్వాదరెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుండిపోయేలా నియోజకవర్గ అభివృద్ధి

- ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కాటసాని ప్రచారానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు

కల్లూరు: పాణ్యం నియోజకవర్గాన్ని గుర్తుండిపోయేలా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మండలంలోని చిన్నటేకూరు, చిన్నకొట్టాల, బస్తిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే కాటసానికి ప్రజలు గజమాలలు, పువ్వులు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను పాణ్యం ఎమ్మెల్యేగా, పోచా బ్రహ్మనందరెడ్డిని నంద్యాల ఎంపీగా గెలిపించాలని కోరారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడానికి టీడీపీ కూటమిగా ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 2014లో 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందించాలంటే రూ.లక్షల కోట్లు అవసరమన్నారు. అమలు చేసే వాటినే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టారన్నారు. కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో జరిగిన ప్రజాగళం సభలో టీడీపీ నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేశారన్నారు. ముజఫర్ నగర్‌లోని సర్వే నంబర్ 524లో ఉన్న వక్ఫ్‌బోర్డు భూమి తన పేరుపై కాని తన కుటుంబ సభ్యుల పేరుపై కాని ఉన్నట్లు నిరూపిస్తే టీడీపీ నాయకులకే రాసిస్తానన్నారు. బాబు, కరువు కవలలు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీ సిఫారసులతో పాటు నాయకుల అండదండలు ఉంటేనే పథకాలు వచ్చేవన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కేవీ రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పెద్ద ఈశ్వరయ్య, ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, సోమన్న, చిన్నటేకూరు సర్పంచ్ లక్ష్మన్న, నాయకులు సత్యం రెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం



ఓర్వకల్లులో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు



హుసేనాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



భూపనపాడులో డమ్మీ ఈవీఎంలతో అవగాహన



ఎస్‌కొట్టాలలో..

ఓర్వకల్లు: ఎన్నికల పోలింగ్‌కు రోజులు దగ్గర పడడంతో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురం, ఓర్వకల్లు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు తదితర గ్రామాల్లో సర్పంచ్‌లు, నాయకులు పర్యటించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మనందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచ్ నాగేశ్వరమ్మ, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, కోటేశ్వరరెడ్డి, కృష్టోఫర్, సంజన్న, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, మాజీ సర్పంచ్ చిన్న అయ్యన్న, నాయకులు జీకే వెంగన్న, వార్డు సభ్యులు మద్దిలేటి, బొగ్గుల రంగడు, పెద్దింటి గోవిందు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

పాణ్యం: మండల పరిధిలోని ఎస్.కొట్టాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని.. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టీడీపీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అలాగే భూపనపాడు గ్రామంలో సర్పంచ్ జనార్దన్, రామలక్ష్మయ్య, మనోహర్ ఇంటింటి ప్రచారం చేశారు. డమ్మీ ఈవీఎంలతో ఓటర్లకు అవగాహన కల్పించారు.

10 నుంచి ఇస్కాన్‌లో చందన యాత్ర

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో స్థానిక భగీరథ కాంప్లెక్స్‌లోని పూరి జగన్నాథ మందిరంలో ఈనెల 10 నుంచి 30వ తేదీ వరకు శ్రీ జగన్నాథుని చందన యాత్ర మహోత్సవాలు –2024ను నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు రఘునందన సేవక్ ప్రభు తెలిపారు. పరమ పవిత్రమైన వైశాఖ మాసంలో సమస్త మానవాళికి శుభాన్ని కలగజేయటం కోసం శ్రీ జగన్నాథ స్వామివారికి వైశాఖ శుద్ధ తదియ (అక్షయ తృతీయ)నుంచి 21 రోజుల పాటు ఇస్కాన్‌లో విశేష ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

వడదెబ్బపై అవగాహన

కర్నూలు(హాస్పిటల్): వేసవి ఉష్ణోగ్రతలు, ఉక్కపోత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వడదెబ్బకు, డీ హైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఈఈఓ శ్రీనివాసులు చెప్పారు. మంగళవారం స్థానిక సుబేదారు వీధిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వడదెబ్బ లక్షణాలు, చికిత్స, నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించారు. వడదెబ్బకు గురైన వారిని త్వరగా నీడగల ప్రదేశానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలని చెప్పారు.

ప్రశాంతంగా హోమ్ ఓటింగ్



ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు



పాణ్యంలో..

కల్లూరు: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తొలిసారి ఇంటి నుంచే వయో వృద్ధులు, ఇంటికే పరిమితమైన రోగులు ఓటు వేశారు. కల్లూరు గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో మొత్తం 100 మంది హోమ్ ఓటర్లు ఉన్నారు. మంగళవారం 71 మంది ఇంటి నుంచి ఓటు వేసినట్లు తహసీల్దార్ మునివేలు తెలిపారు. కల్లూరు అర్బన్ నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, షరీఫ్ నగర్, సెక్షన్ కాలనీలో హోమ్ ఓటింగ్‌ను ఆయన పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పాణ్యంలో 29 మంది హోమ్ ఓటర్లు

పాణ్యం: మండలంలో 29 మంది ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశామని తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. మంగళవారం నుంచి ప్రక్రియ ప్రారంభమైందన్నారు. 85 ఏళ్లు పైబడిన వారు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రెండు రోజుల పాటు ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు

ఆస్పరి: మండలంలోని శంకరబండ బస్టాప్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల సొసైటీ మాజీ చైర్మన్ కేశవరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. సీఐ హనుమంతప్ప, కుటుంబ సభ్యులు చెప్పిన మేరకు ఆస్పరికి చెందిన కేశవరెడ్డి ఆస్పరి నుంచి స్కూటర్‌పై ఆదోనికి వెళ్తుండగా శంకరబడ బస్టాప్ వద్ద ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



సి.బెళగల్: ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ ప్రచారానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, స్థానికులు

జగనన్నతోనే సంక్షేమ పాలన

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కోట్ల హర్ష
- అనుగొండలో ఇంటింటి ప్రచారం



ప్రజలకు అభివాదం చేస్తున్న సతీష్

కోడుమూరు రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోడుమూరు మండలం అనుగొండ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్నాయని, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. రోడ్లు, కాలువలు నిర్మించామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు, పేదల ఆరోగ్యానికి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. గతంలో పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని.. తమ ప్రభుత్వ హయాంలో వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఒకటో తేదీ ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేశామని తెలిపారు. మంచి పనులతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చేసి తట్టుకోలేక చంద్రబాబు కేసులు వేసి, ఈసీకి ఫిర్యాదు చేసి పింఛన్ల పంపిణీని అడ్డుకుని వృద్ధులు, దివ్యాంగులను తీవ్ర ఇబ్బందుల పాలు చేశారని మండిపడ్డారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్న చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారెడ్డి, బోయ సుంకన్న, సూర్యనారాయణ, రంగారెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బోషన్న, చంటి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్



సి.బెళగల్: ప్రజలకు అభివాదం చేస్తున్న సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

సి.బెళగల్: రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్ అన్నారు. మంగళవారం సాయంత్రం సి.బెళగల్ గ్రామంలో కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, హిందుపూరం ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మణిగాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన నాయకులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ నాయకులు వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకుంటోందని విమర్శించారు. నిన్న వలంటీర్లను దూరం చేసి వృద్ధులకు ఇంటి వద్ద పింఛన్లు రాకుండా చేశారని.. నేడు రైతులకు పంటనష్ట పరిహారం, సబ్సిడీ రాకుండా అడ్డుకుంటోందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. వైఎస్ జగన్‌తో సంక్షేమాభివృద్ధి సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ నాయకులు పల్లెల్లో అల్లర్లు సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారంలో పల్లెల్లో అభివృద్ధి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు నరసింహుడు, సంధ్యా విక్రమ్‌కుమార్, సీబీ తులసిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిన్నకొండయ్య, ఎస్ఎం బాషా, సీబీ గోవింద రెడ్డి, మద్దిలేటి, వెంకటేష్, గోపాల్, పులిరాజు, హరున్‌రషీద్, శంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, రంగారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబు స్వార్థ ప్రయోజనాలతో పేదలకు ఇబ్బందులు

- సంక్షేమ పథకాలకు మోకాలడ్డు
- ఇప్పుడు ఓట్ల కోసం రాజకీయాలు
- ల్యాండ్ టైటిలింగ్‌కు గతంలో టీడీపీ మద్దతు ఇచ్చింది
- తెలంగాణకు ఒకలా.. ఏపీకి మరోలా ఈసీ నిర్ణయాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆదిమూలపు సతీష్

కర్నూలు సిటీ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్వార్థ రాజకీయాలతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ అన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తుంటే చంద్రబాబు కడుపు మంటతో రగిలిపోతున్నారని తెలిపారు. అమల్లో ఉన్న పథకాలు పేదలకు అందకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. విద్యార్థులకు విద్యా దీవెన పథకం చివరి విడత నగదు ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వం నిధులు విడుదల చేసినా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కాకుండా ఎన్‌డీఏ కూటమి ఎన్నికల సంఘం ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయం పట్టుకుందని, పథకాల లబ్ధి పేదలకు అందితే ఓట్లు వేయరనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. చేయూత, ఆసరా పథకాల లబ్ధి పేద మహిళలకు అందకుండా అడ్డుపడుతున్న టీడీపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వృద్ధులకు ఇంటి వద్దే పింఛన్లు రాకుండా వలంటీర్లను దూరం చేశారని.. ఫలితంగా వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిందన్నారు. రైతు వ్యతిరేకిగా ముద్రపడిన బాబు అన్నదాతలకు ఇన్‌పుట్ సబ్సిడీ అందకుండా ఎన్నికల సంఘం ద్వారా అడ్డుపడ్డారన్నారు. ఒకవైపు వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు.. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందకుండా చేసిన చంద్రబాబుకు వారి ఉసురు తగులుతుందన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఈసీ విభిన్న నిర్ణయాలు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అక్కడ రైతు భరోసాకు అనుమతిచ్చిన ఎన్నికల సంఘం, ఏపీలో మాత్రం రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు అనుమతులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలా చేతగాని తనంతో పేదలకు పథకాల లబ్ధిని అడ్డుకోవడం మంచిది కాదన్నారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలపై పునరాలోచన చేయాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని 2019లో తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వమని, ఆ నాడు అసెంబ్లీలో యాక్ట్‌కి టీడీపీ మద్దతు ఇచ్చిందని, పచ్చ మీడియా చర్చలు పెట్టారన్నారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. ఆయనతో పాటు కార్పొరేటర్ సాంబశివ రావు, కిరణ్, సలీం, రేమట సంపత్ కుమార్ ఉన్నారు.



కాటసాని శివనరసింహారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధిలోని 20వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ ఎం.ఎం.రెడ్డి ఆధ్వర్యంలో వంద మంది టీడీపీ కార్యకర్తలు.. అలాగే 19వ వార్డు నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీకి చెందిన సుమారు 200 మంది టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వగృహంలో ఆయన తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరామని.. కాటసాని విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.